

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్

మహమ్మదాబాద్ : మండల కేంద్రంలో పదవ తరగతి చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు 3,4 నెలలుగా ట్యూషన్ చెప్పడం లేదు. డిసెంబర్ 26న మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లను కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, జూలపల్లి రాజు హాస్టల్ కి వెళ్లి పరిశీలించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రెండు హాస్టల్లో ట్యూషన్ జరగడం లేదన్నారు. ట్యూషన్ చెప్పే వాళ్ళు గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతూ ఆదివారం మాత్రమే చెప్తున్నారు. అని హాస్టల్ విద్యార్థులు టెన్త్ క్లాస్ లో మంచి రిజల్ట్ రావాలంటే వారికి రెగ్యులర్గా ట్యూషన్ చెప్పించాలని, అదేవిధంగా కంప్యూటర్స్ ను వాడడం లేదని ఆరోపించారు.అలాగే కంప్యూటర్స్ ని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సోమవారం "సోషల్ వెల్ఫేర్ ఇంచార్జ్"డిడి "పాండు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఇదిగానిపల్లి గ్రామంలో 13వ తేదీ నుంచి మొదలైన శ్రీ మునిరంగా స్వామి చరిత్ర నాటకంకి చించోడ్ అభిమన్యు రెడ్డి అభిమన్యు యువసేన నాయకుల ద్వారా రూ. 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ గారు ,రైతు బంధు అధ్యక్షులు నరేందర్ రెడ్డి గారు, అభిమన్యు యువసేన మండల ఉపాధ్యక్షులు రామని రాఘవెందర్,సెల్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, రామనివెంకటయ్య, ఉరడిమల్లేష్,బండకాడి అఖిల్, ధనంజ , రాఘవేందర్, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానరాని మామిడి పూత

- ఉద్యానవనాలపై దృష్టి సారించని అధికారులు
- కౌలు రైతులకు మొదలైన కష్టాలు
- ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి
- రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యానవన తోటల్లో మామిడి సాగు ముఖ్యమైనది. ముఖ్యంగా కొల్లాపూర్ బేనేశాన్ ప్రపంచ దేశాలలో మంచి ఆదరణ ఉంది. ఉద్యానవన తోటల్లో అత్యధిక మంది రైతులు కౌలుకు చెందినవారే. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఉద్యానవనాలను ఐదు ఆరు సంవత్సరాలకు ఒకసారి లీజుకు తీసుకుంటారు. ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క సారి మామిడి దిగుబడి రాకపోయినా కౌలు రైతుకు కోలుకునే పరిస్థితులు ఉండవు.ప్రస్తుతం మామిడి తోటల్లో పూత నల్లగా మారడం, పూత రాలిపోవడం, పూతకు బూడిద తెగులు చుట్టుముడుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కొంత మేరకు పడిపోవడం ద్వారా తేనె మంచి ప్రభావం మరియు ,నల్ల



తామర ఉధృతి మనకు తోటల్లో కనిపిస్తుంది.

కౌలు రైతులకు అందరి సహకారం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో లక్ష15, వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. 25 వేల ఎకరాలు ఐదు సంవత్సరాలలోపు వయసు ఉంటే మిగతావి 10 సంవత్సరాల పైబడి న తోటలు ఉన్నాయి. మామిడి తోటల మీద ఆధారపడి పదివేల మంది కవులు రైతులు జీవనం సాగిస్తున్నారు. ఏడాది ఆలస్యంగా చలి రావడంతో ఆశించిన స్థాయిలో పూత రాలేదు. సగం మామిడి తోటలు పూత రాకుండానే ఆగిపోయాయి. 10శాతమైన పూత రాకుంటే కవులు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానవన రంగానికి బ్యాంకులు సైతం సహకరించడం లేదు. పంట పెట్టుబడి పెట్టింపు ఉన్న పంట రుణాలలో వివక్ష చూపుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యానవన రైతులను ఆదుకోవడానికి ఒక వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలని పలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

కొల్లాపూర్ మామిడి కండంతరాలకు ఖ్యాతి ఊహించింది. ఈ ప్రాంత బెనిషాన్ అతి రుచికరంగా నాణ్యవంతంగా ఉంటుంది. ఈ ఏడాది వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పూత ఆగిపోయింది. వాతావరణంలో తేమ తగ్గకపోవడం వల్ల మామిడి పూత విచ్చుకోవడం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వపరంగా నాణ్యమైన పంట సాగు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. మామిడి సాగులో ఎక్కువ మంది రైతులు కవులు తీసుకొని సాగు చేస్తున్నారు. ఏడాది పూత రాకపోవడంతో కౌలు రైతులు నిలువునా మునిగే అవకాశాలు ఉన్నాయి. కొనఊపిరిలో ఉన్న కొల్లాపూర్ మామిడి రైతులను ఆదుకోవాలని పను పార్టీలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

పూత లేదు ఖాతా లేదు.

నేను 50 ఏళ్లుగా మామిడి తోటలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. పూత ఆలస్యంగా రావడం ఇదే మొదటిసారి. తోటలకు తేమ శాతం అధికంగా ఉంటేనే పూత వస్తుందని అధికారులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలించక పూత రాలేదు. రైతులకు మాత్రం కౌలు చెల్లించడంలో ఎటువంటి రాజీ ఉండదు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలి.

లక్ష్మయ్య, కౌలు రైతు, రాకొండ, తెలకపల్లి మండలం

తేమశాతం తగ్గి చలి లేకపోవడం వల్లే పూత రాలేదు

నవంబర్ చివర్లో రావలసిన పూత జనవరి సగభాగం దాటిన ఆశించిన స్థాయిలో పూత రాలేదు. ముఖ్యంగా గాలిలో తేమ తగ్గితేనే పూత వస్తుంది. నవంబర్ చివర్లోనే తేమ తగ్గాల్సి ఉంది. ఏడాది ప్రకృతి సహకరించకపోవడం వల్ల చలి ఆలస్యంగా తీవ్రత అయింది. చలి ఆలస్యంగా రా తీవ్రం కావడం వల్ల మామిడి పూత విచ్చుకోలేదు. ఇప్పటికైనా రైతులు పూత రాకముందే పిచికారి మందులను చల్లాలి తప్ప పూత వస్తున్న సమయంలో పిచికారి చేయరాదు. పూత సమయంలో పిచికారి చేస్తే పూతరాలి దిగుబడి మరింత తగ్గుతుంది.

చంద్రశేఖర రావు ఉద్యానవన శాఖ జిల్లా అధికారి నాగర్ కర్నూల్



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో సోమవారం వేపూరి సత్యమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి స్థానిక నాయకుల ద్వార ఆమె కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అంబేద్కర్ చేయూత చైర్మన్ తుప్పలి అశోక్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వేపూరి సత్యమ్మ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న పరిగి ఆపద్బాంధవుడు రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి బిఎంఆర్ ఫౌండేషన్ నుంచి తక్షణ సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని బిఎంఆర్ సభ్యుల ద్వారా మృతురాలు కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నగేష్, రామచంద్రారెడ్డి, శ్రీధర్, రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి,జనార్ధన్ గౌడ్, ఎల్లయ్య , అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గుండాల చెన్నప్ప, కామి వెంకట రాములు,వెన్నచెడ్ జాంగిరి బాలరాజ్, లక్కగళ్ళ గోవిందు, బోర్ కృష్ణయ్య, దోమ వెంకటయ్య, గుండాల చెన్నయ్య, సురేందర్ గౌడ్, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయాలకతీతంగా జైపాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని వస్పుల గ్రామంలో మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సాకలి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రవీణ్ కుమార్, సాయిలు, ఉమ్మడి మండల జేఏస్ కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ, నాగేష్ రాజా వర్ధన్ రెడ్డి ,శేఖర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల కేంద్రములో సోమవారం కేంద్ర మాజి మంత్రి వర్యులు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 81వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట నాయకులు సంజీవ్ కుమార్,రెడ్డి సేవాసమితి అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి యెన్నం శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు విజేందర్ రెడ్డి,సర్పంచ్ రామచంద్రారెడ్డి,ఆనంద్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,వీరారెడ్డి,క్యాషారపు వెంకటయ్య,బయ్య మల్లయ్య,యాకూబ్,అంజన్ రెడ్డి,యెన్నం వెంకటరమణారెడ్డి,పురుషోత్తం రెడ్డి,తిరుపతి రెడ్డి, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటిఎఫ్ రాష్ట్ర కమిటీలో ఆరు మందికి చోటు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ప్రవేశం రాష్ట్ర కమిటీ లోకి మహబూబ్ నగర్ జిల్లా నుండి 6 మందికి చోటు లభించిందని జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. సోమవారం పత్రికలకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లో జనవరి 13,14 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రాష్ట్ర విజయవంతంగా ముగిసినట్లు వారు తెలిపారు. మహాసభలలో 21 మందితో కూడిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లలో మహబూబ్ నగర్ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి గా రవికుమార్ చోటు లభించిందన్నారు. 151 మందితో ఏర్పడిన రాష్ట్ర కమిటీకి మహబూబ్ నగర్ జిల్లా నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు గా జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న యన్.వెంకటేష్, పూర్వ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య,జిల్లా ఉపాధ్యక్షురాలు పి.ఉమాదేవి, దేవరకద్ర నుండి ఎంవేణుగోపాల్, ధర్మాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న . సృజన లను రాష్ట్ర మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా తీసుకున్నట్లు వారు తెలిపారు. వేలాది మంది ఉపాధ్యాయులు హాజరైన టీఎస్ యుటిఎఫ్ 5 వ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ తక్షణమే ప్రమోషన్లు బదిలీలు చేపడతామని హామీ ఇచ్చి ఆ మరుసటి రోజే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రమోషన్లు, బదిలీలు చేపడుతున్నట్లు ప్రకటించారని అన్నారు

విద్యార్థులకు గ్రూప్ ఫోర్త్ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ -కొల్లాపూర్

కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులకు గ్రూప్-4 మెటీరియల్ ఉచితంగా పంపిణి చేసిన. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ పంక్షన్ హల్ లో తెలంగాణ పట్టభద్రుల నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి చేశారు.కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు , వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణి చేసిన జగదీశ్వర్ రావు తెలంగాణ నిరుద్యోగ సంఘ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ విద్యార్థులు ఇచ్చిన పుస్తకలను సద్వినియోగం చేసుకొని ఒక్క నిమిషం కూడా సమయం వృధా చేయకుండా,పట్టుదలతో ,దృఢశంకల్పంతో చదివితే మీరు అనుకున్న లక్ష్యం మీ చెంత చేరుతుందని,కష్టపడి చదువుకొని ఉద్యోగం సంపాదించుకొని,మీ తల్లితండ్రులకు,కొల్లాపూర్ నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టాలు సంపాదించాలని విద్యార్థులకు సూచించారు అదేవిధంగా ఈ రోజు పుస్తకాలు తీసుకోవడానికి విచ్చేసిన నిరుద్యోగ విద్యార్థులు సగం మంది ఉద్యోగాలు సంపాదించి,మీ సేవలు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు కోసం వెచ్చించాలని ఆకాంక్షిస్తూన్నని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పట్టభద్రుల నిరుద్యోగ సంఘ అధ్యక్షులు మండ్ల రవి ,వైష్ ప్రెసిడెంట్ ఈశ్వర్ నాగర్ కర్నూల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అన్వేష్ గౌడ్ కొల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తిరుమలనాథ స్వామి ఉత్సవాలు..

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల పరిధిలోని చోక్కంపేట్ గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం రోజున ఉమ్మడి దొండ్లపల్లి గ్రామ పంచాయితీలో స్వయంభూ వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అభిమన్యు రెడ్డి గారిని వేద వాయిద్యలతో, బాణసంచాలు పేల్చుతు అభిమన్యు రెడ్డి గారికి గ్రామస్తులు స్వాగతం పలికారు.అభిమన్యు రెడ్డి స్వామివారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు అభిమన్యు రెడ్డి గారికి శాలువతో పూల మాలతో ఘనంగా సన్మాని ంచారు.ఈకార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య సేవ్య నాయక్, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ నిలమ్మ, ,వార్డు మెంబెర్స్ నరిగే నర్సింహ, మంచాల కమలమ్మ, కుమ్మరి బాలమ్మ, బోయరాజు, మంచాల జ్యోతి, బత్తుల యాదయ్య, మంచాల కమలమ్మ, గుడి చైర్మన్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు దేశానికి వెన్నెముక

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రైతులు దేశానికి వెన్నెముక లాంటి వారిని పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు .సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం బండలాగు పోటీలను మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్థిక సహాయంతో నిర్వహించారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బండలాగు పోటీలో పాల్గొని ప్రజలకు ప్రేక్షకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు .ఈ పోటీలలో మొత్తం 11 జతల వృషభరాశులు పాల్గొన్నాయి. మొదటి బహుమతిని డాక్టర్ అఖిలేష్ రెడ్డి వృషభ రాజులు గెలుచుకోగా ,రెండో బహుమతి గోసాయి రమేష్ వృషభ రాజులు, మూడో బహుమతి గోసాయి హరిప్రసాద్ వృషభ రాజులు ,నాలుగో బహుమతి దుబ్బన్న వృషభ రాజులు ,ఐదో బహుమతి హర్షిని బుల్స్ వృషభ రాజులు గెలుపొందాయి .వీరికి స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దండు నరసింహ, ఎంపీటీసీ శశికళ శివశంకర్, వాడు మెంబర్లు, రైతులు మొదటి బహుమతి 5000 రూపాయలను, రెండో బహుమతి 4000 రూపాయలను, మూడో బహుమతి 30 వేల రూపాయలను, నాలుగో బహుమతి 20వేల రూపాయలను, ఐదో బహుమతి 20వేల రూపాయలను, ప్రోత్సాహక బహుమతులు 5000 రూపాయలను పాల్గొన్నప్రతి వృషభ రాజుల యజమానులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, వెన్నెచెర్ల ఎంపిటిసి రవికుమార్, శ్యాము రావు ,మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి ,వార్డు సభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి ,మహేష్ ఆచారి ,మహేష్ గౌడ్ ,రైతులు బాలింగారెడ్డి ,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కు అంతా సిద్ధం

నవతెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండోసారి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైద్య సిబ్బంది అంతా సిద్ధం చేశామని డాక్టర్ మణి ప్రియ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈనెల 18 నుండి మే 11 వరకు అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలానికి 914 కంటి అద్దాలు దగ్గర దృష్టిలోపం ఉన్నవారికి వెంటనే అందజేశారు.దురదృష్ట ఉన్నవారికి రెండు వారాల్లో అందజేస్తామన్నారు. కంటి వెలుగు డెమో కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు సర్పంచులు వైద్య సిబ్బంది ,ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరారు. విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జంగయ్య, ఫార్మాసిస్టు బాలు , వైద్య సిబ్బంది తచారులు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపు ఓటములు సహజం

వెల్దండ : ఆటలలో గెలుపు ఓటములు సహజం క్రీడాకారులు రెండు సమానంగా తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట నాయకులు సంజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కబడ్డీ పోటీలలో విజేతగా గెలుపొందిన జట్టుకు రూ. 10 వేల ,మొదటి బహుమతి ,ద్వితీయ బహుమతి రూ.5 వేల బహుమతులను సలేశ్వరం అందజేశారు.ఈ సంధర్భంగా క్రీడాకారులు సంజీవ్ కుమార్,సర్పంచ్ జయమ్మ పర్వతాలు ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య లను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ పర్వతాలు ఎంపిటిసి గుత్తి వెంకటయ్య,బిఆర్ఎస్ యువ నాయకులు గున్నెల్ల శ్రీనివాస్,పీఈటీ లు పురన్ చందు,శ్రీనివాస్,వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్,పడకంటి వెంకటేష్,నిర్వాహకులు వెంకటేష్,గ్రామస్థులు బాలకృష్ణ జయరామ్, లక్ష్మణ్, శంకర్ బాల్ లింగం,రాములు,చంద్ర శేఖర్,కృష్ణ,రఘు,యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట రావు

నవతెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు హెచ్చరించారు.కంటి వెలుగు నిర్వహణపై సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి,డీజీపీ అంజనీ కుమార్‌లు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కంటి వెలుగు ఏర్పాట్ల పై సమీక్షించారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ ఒక్క జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బాధ్యత మాత్రమే కాదని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున ఉత్తర్వులు ఇచ్చిన ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ముఖ్యంగా కంటి వెలుగులో చికిత్స కోసం గుర్తించిన వారిని క్యాంపులకు తీసుకురావడం పట్ల నిర్లక్ష్యం వహించిన,లేదా విధులకు కేటాయించిన వారు ఎక్కడైనా భాగస్వాములు కాకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు.జిల్లాలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో ప్రారంభించనున్నారని ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 19వ తేదీ ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి.



శ్రీనివాస్ గౌడ్ జిల్లాలో ప్రారంభించనున్నారని కలెక్టర్ స్పష్టం చేశారు .కంటి వెలుగు కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు పంచాయతీరాజ్ ,మున్సిపల్, డిఆర్డిఓ, మెప్మా , జిల్లా సంక్షేమ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది వారి వారి సిబ్బందికి సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంపై ఈ నెల 17న డిఆర్డిఓ సిబ్బందికి ,అదేవిధంగా అంగన్వాడి, ఆశ కార్యకర్తలకు సమావేశాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న కంటి వెలుగు పై "మాక్ ట్రయల్" నిర్వహించాలని అన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరాలకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు ,సెల్ ఫోన్ నెంబర్తో సహా రావాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ డిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రదీప్ కుమార్ ,నూరుల్ నజీబ్, మహమ్మద్ షేక్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ డిఆర్డిఓ యాదయ్య జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ బాబురావు, తదితరులు హాజరయ్యారు.

ఊరురా సంక్రాంతి పండుగ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల్లో వెంటనే ఆటలు ప్రారంభించడానికి అణువైన ఏర్పాట్లు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా మునిమోక్షం ,యారోన్పల్లి, మాదారం గ్రామాలలో క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు నైపుణ్యాన్ని గుర్తించే ఉద్దేశంతో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశాయని వారు తెలిపారు. కానీ ఇప్పటికే అక్కడ క్రీడాకారులు ఆడుకోవడానికి అనువైన పరిస్థితులు కనిపించడం లేదని వాటిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల్లో లభిస్తారని వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకులు క్రీడలు ఆడడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. మా సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి వాళ్ళని వెలికి తీసేందుకు ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంకర రాములు శ్రీకాంత్ గోపాల్ రమణయ్య పాల్గొన్నారు.

మిడ్జిల్ : మహిళా సమస్యల కోసం నిరంతరం ఐద్వా ఆధ్వర్యంలో పోరాటంలో ముందు ఉండి వారి సమస్యల కోసం పోరాటం చేసేదని అరుణను మహిళలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. ఆదివారం మండలంలోని వాడియాల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా, డివైఎఫ్ఐ ,తెలంగాణ రైతు సంఘం, ఆధ్వర్యంలో అరుణ జ్ఞాపకార్థకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికే ముగ్గుల పోటీలను నిర్వహి ంచారు. ముగ్గుల పోటీ తో పాటు చిన్నారులకు మహిళలకు కుర్చీల పోటీని నిర్వహించారు అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారందరికీ ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాసులు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, వార్డు మెంబర్ సుకుమారు, రైతు సంఘం నాయకులు, మధు, జంగయ్య, శ్రీనివాసులు, కరుణాకరు, జంగయ్య, రవీందర్, మహిళా సంఘం అధ్యక్షు రాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : సంక్రాంతి పండుగను పురస్కరి ంచుకొని మండలంలోని బైరంపల్లి , కంచనపల్లి, కొత్తపల్లి, వేముల , వాడియాల, మసుగుల్లపల్లి, కొత్తూరు, తదితర గ్రామాలలో క్రికెటు,, ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడా కారులకు మహిళలకు బహుమతులను గ్రామ పంచాయతీ యువజన సంఘ ఆధ్వర్యంలో అంద జేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చులు ఎంపీటీసీలు జడ్పీటీసీ ఎంపీపీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మున్నూరు గ్రామంలో క్రికెట్ పోటీలకు గెలుపొందిన వారికి బహుమతులను రంగారెడ్డిగూడా సర్పంచి అందజేశారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :



గ్రామీణ క్రీడలు దేశానికి ఉత్తమ క్రీడ కారులని అందిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రాధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు ఆదివారం మహబూబ్ నగర్ మండలం మాచన్ డబుల్ గ్రమంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడలు ముగింపు సందర్బంగ ఆయన ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల మాట్లాడుతూ పండగలో అంటే ఇంట్లోకి పరిమితమై కాకుండా నలుగురిలో కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు.అనంతం క్రీడ కారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసంఘం జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు సహాయ కార్యదర్శి భగవంతు మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : దివిటిపల్లి గ్రామ డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ నగర్ కాలనీలో ముగ్గుల పోటీలను శ్రీనన్న యువసేన ఆధ్వర్యంలో సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ యువకులు మహిళలు పిల్లలు పాల్గొని సురేందర్ రెడ్డి కి కాలనీవాసులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, నాయకులు నరసింహ రెడ్డి, రామస్వామి, కొత్త గొల్ల రామాంజనేయులు, వెంకటేష్ యాదయ్య, రాములు, సాకలి మల్లేష్ ,మంగలి, వీరప్ప, భాస్కర్, శ్రీకాంత్, పాండు, మాధవులు, తిలక్, సూరి దేవేందర్, నాని, శ్రీశైలం, మధు, యాదగిరి, శివరాజ్,రవి, విష్ణు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కొర్రతండా గ్రామపంచాయతీలో యువసేన సభ్యులు బీఆర్ఎస్‌పార్టీ యువనేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి సహకారంతో కొర్రతండా మరియు బదిలీ తాండ యువత సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అందుకుగాను క్రికెట్ ప్లేయర్స్ కి టీ షర్ట్, మరియు బహుమతులు మొదటి ఆర్థిక బహుమతి 3000/- రెండవ ఆర్థిక 2000 బహుమతి స్పాన్సర్ చేసి యువత ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్యా నాయక్ యువసేన కోశాధికారి హతిరాం నాయక్, వార్డు మెంబర్ చందర్ నాయక్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రమేష్ నాయక్,బాల్కోటి టీం, తార్య టీం, వినోద్ టీం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : పల్లె ప్రాంతాలలోని ప్రజలు మూడు రోజులపాటు సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యుల సమేతంగా పండుగను మూడు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వివిధ గ్రామాలలో గల కిరాయి గుట్ట పలు దేవాలయాలలో సోమవారం దర్శించుకున్నారు.



జిల్లా అధికారుల కృషి అభినందనీయం

• డీ.వేణుగోపాల్ అదనపు కలెక్టర్

వనపర్తి : రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదులో జిల్లా అధికారుల కృషి అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్లో జేసీకి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పీ.నర్సింహులు 41మంది సభ్యుల సభ్యత్వ నమోదు బాపతు రూ. 41,000లు, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జీ. కళ్యాణ్ , 28 మంది సభ్యుల బా పతు రూ.28,000లు, జిల్లా అదనపు కలెక్టర్ ద్వారా రెడ్‌క్రాస్ ఛైర్మన్‌కు అందచేశారు.సభత్వ నమోదులో వనపర్తి జిల్లా 2022-23 సంవత్సరంలో ఇంతవరకు దాదాపు 7,00,000.00 వసులూ చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ తెలిపారు. జిల్లాఅధికారులు సభత్వనమోదు ఫారాలు, ఫోటో ఇస్తే రెడ్‌కాస్ గుర్తింపుకార్డు ఇవ్వటానికి వీలవుతుందన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా అర్జిదారుల నుంచి అందిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీసీఓ ప్రజావాణి సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్‌లకు సంబంధించిన దరఖాస్తులు 2 అందగా, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 4, మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

'కంటి వెలుగు' కార్యక్రమాన్ని..
పకడ్బందీగా అమలు చేయాలి

• రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టీ హరీష్ రావు
• కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



నవ తెలంగాణ - వనపర్తి

'కంటివెలుగు' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశించారు. సోమవారం మంత్రి ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి , రాష్ట్ర సీఎస్ శాంతికుమారి , డీజీపీ అంజనీకుమార్ వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత మహంతి హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ జనవరి 19 నుంచి జిల్లాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.సీఎం కేసీఆర్ అత్యంత ప్రతి ష్టాత్మ కంగా కంటివెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. కంటివెలుగు శిబిరాల నిర్వాహణ సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రత చర్యలు కల్పించాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. జిల్లాలలో 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జెడ్పీ ఛైర్మన్లు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులుల పరిధిలో కంటి వెలుగుకార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. కలెక్టర్, డీఎంహెచ్ఓ వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఉదయం 8-45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటివెలుగు క్యాంపులు విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, వీఓఏలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించాలని పేర్కొన్నారు. ప్రతి వైద్య బృందానికి క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి, మందులు, కళ్లద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంటివెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో క్యాంపుల నిర్వహణ కంటే ముందుగా సంబంధిత ఆశా, ఏఎన్ఎంలు పర్యటించి షెడ్యూల్ వివరాలు తెలియజేస్తూ కంటివెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఎంపీఓ, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారి రోజూ వారి పరిధిలోని శిబిరాలను తనిఖీ చేయాలని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో డీఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ క్యాంపుల నిర్వహణను తనిఖీ చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎస్‌శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రజలు క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కంటే బృందాల సంఖ్యను రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటివెలుగు శిబిరాలు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజల సౌకర్యార్థంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాష సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు క్యాంపుల షెడ్యూల్ తెలియజేస్తూ అవసరమైన భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో మున్సిపాలిటి , మండల్, గ్రామ పంచాయతీల వారీగా శిబిరాల నిర్వాహణ షెడ్యూల్ సంబందిత ప్రజాప్రతినిధులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,ఎస్పీ అపూర్వ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా పంచాయతి అధికారి సురేష్, ఏఓ. సాయినాథ్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ - పెబ్బేరు

బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి 67వ జన్మదిన వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ పెబ్బేరు మండల శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి గణపురం కృష్ణ , జిల్లా కో ఆర్డినేటర్ సత్యం సాగర్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై సమర్థవంతమైన పాలనను అందించిన నాయకురాలు మాయావతి అని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడిసె రాంబాబు, మహిళా మండల కన్వీనర్ బండారి సుజాత, కో కన్వీనర్ విజయ్, మహిళా నాయకురాలు చామంతి, పల్లవి, సంధ్య, నాయకులు అరుణ్, ధర్మన్న, కురుమూర్తి, రమేష్, వెంకటయ్య, రాజు, టీ అశోక్, నచికేత, బీఎస్ఎఫ్ మండల కన్వీనర్ శివ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ ఉత్సవాలు

నవతెలంగాణ - శ్రీరంగాపూర్

మండలంలోని నాగసానిపల్లి గ్రామసమీపంలో వెలసిన చింతలకుంట హనుమాన్ ఉత్సవాలు సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇక్కడ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ప్రాంతం వారే కాక చుట్టుపక్క జిల్లా ప్రజలు కూడా పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకుంటారని వివరించారు.ఈ అంజన్నకు మేకలు,కోళ్ళ బలిచ్చి వండిన వంటకాన్ని, కల్లును నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కొన్ని దశాబ్దాల నుంచి ఈ సాంప్రదాయాన్ని భక్తులు కొనసాగిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు.

బాలింతకు సరుకులు అందజేత

నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలో పేద బాలింతకు ఆత్మకూరు పట్టణానికి చెందిన భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ నిత్యావసర సరుకులు అందజేశారు. బియ్యం, పప్పు ఇచ్చి తన మానవత్వాన్ని చాటు కున్నాడు. కార్యక్రమంలో కాలనీవాసులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ- శ్రీరంగాపూర్

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని తాటిపాముల గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత జూదం, క్రీడల వైపు దృష్టి సారించకుండా సాంప్రదాయ క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.క్రీడాకారులు వ్యక్తిగత ప్రదర్శనతో తమ జట్టు విజయానికి కృషి చేయాలన్నారు. క్రీడలతో స్నేహ భావాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ వెంకటయ్య నాయుడు, ఉప కురుమన్న, వార్డ్‌మెంబర్ ఆంజనేయులు, యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు పారితోషికం చెల్లించాలి



నవ తెలంగాణ - కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు అదనపుగా పారితోషికాలు చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జే భాగ్య కోరారు. సోమవారం కొత్తకోట ప్రాథమిక ఆసుపత్రి వద్ద ఆశ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి సూపర్వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశలకు నిర్ణీత వేతనం లేదని పనిని బట్టి పారితోషికం చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కంటివెలుగు కార్యక్రమానికి అదనపు పారితోషికం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంజుల, రజిత, సంతోష, అర్చన, పుష్ప ,స్వాతి, కాంచన, లక్ష్మి , చిట్టెమ్మ చంద్రకళ,సుజాత, దేవి, రేణుక పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పానగల్ : పానుగల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక మాజీ విలేకరి సహదేవ్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గ్రామంలో దశదిన కర్మ కార్యక్రమాని నిర్వహించారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిన రూ. 20వేలను కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘునమోని శేఖర్, గ్రామ అధ్యక్షుడు రాముడు,నాయకులు శేకర్ యాదవ్, గోపాల్, వెంకటయ్య తదితరులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. సహదేవ్ యాదవ్ మృతి పార్టీకి తీరని లోటు అని, మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు

వీపనగండ్ల : మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, భక్తులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంసంగినేనిపల్లి నుంచి వయ లక్ష్మీ నరసింహ స్వామి గుట్టమీదుగా వల్లభాపురం వరకు నాలుగు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో పానగల్ సింగిల్ విండో చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, వల్లభాపురం తండా సర్పంచ్ అంజయ్య నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు వేణు మాధవరెడ్డి ,తేజరెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో కుమ్మరి ఉషన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్‌రెడ్డి అక్కడికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్ , జిల్లా నాయకులు మగిరి గంగాధర్ గౌడ్, స్థానిక నాయకులు గణేష్ , వెంకటన్న,రేచింతల యాదగిరి ,కావలిరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ - ఆత్మకూరు

చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సయ్యద్ మహమ్మద్ తండ్రి ఇబ్రహీం (40) ఆత్మకూరు పరమేశ్వర చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి వల చుట్టుకొని పోవడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సయ్యద్ మహమ్మద్‌కు భార్యతో పాటు నలుగురు పిల్లలు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలునట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి

• ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



నవ తెలంగాణ - కొత్తకోట

క్రీడాకారులు స్నేహాభావంతో మెలగాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సక్రాంతి పండుగను పురస్కరించుకుని కొత్తకోట పట్టణంలో బుల్స్ లెవన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడారంగాలలో రాణించే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు పట్టణం, గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేంది౦దన్నారు, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌కు సహ కరించిన వారిని అభినందించారు. అనంతరం టోర్న మెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్‌గౌడ్, కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పామపురం సింగిల్ విండో చైర్మన్ కొత్తం వాసుదేవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ రెడ్డి, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి, సర్పంచులు, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, యువత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'మెరుగైన వైద్య సేవలందిస్తాం'

నవ తెలంగాణ - అమరచింత

డీఎంఆర్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు డీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మం డల కేంద్రంలోని దేశాయి మురళీధర్‌రెడ్డి స్మారక డీఎంఆర్ ప్రభుత్వాసుపత్రి, డీఎంఆర్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతండ్రి పేరుతో దేశాయి మురళీధర్ రెడ్డి స్మారక ప్రభుత్వాసుపత్రిలో అంది స్తున్న సేవలు, ఇబ్బందులను రోగాలను అడిగి తెలుసుకున్నారు. డీఎంఆర్ఎంలలో ఆయన సొంత నిధులతో జరుగుతున్న పెయింటింగ్, మైనర్ రిపేర్ పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు వెంకట్‌రెడ్డి, రెడ్ క్రాస్ మండల కార్యదర్శి ఎస్.శ్యామ్,వినోద్,ఎండీ రఫీ, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యత కోసమే క్రీడలు'



నవ తెలంగాణ- అమరచింత

కులం వద్దు.. మతం వద్దు.. ఐక్యత కోసమే క్రీడలు నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అమరచింత మండల కేంద్రంలో శనివారం జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు చందు జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా కులం వద్దు.. మతం వద్దు.. ఐక్యత కోసమే క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆనవాయితీగా ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి, మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపీ, సీపీఎం మండల నాయకులు బీ వెంకటేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, హాజరై వీజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారన్నారు. క్రీడలకు నిధులు కేటాయించడం లేదని, క్రీడలు, క్రీడాకారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెడితే క్రీడల్లో క్రీడాకారులు అగ్ర గ్రామీగా నిలుస్తారని అన్నారు. చిన్న చిన్న దేశాలలో క్రీడా రంగానికి అధిక శాతం బడ్జెట్లో కేటాయించడం జరుగుతుందన్నారు. భారతదేశం క్రీడల్లో అగ్ర గ్రామిగా నిలవాలంటే నిధులు అధిక మొత్తంలో కేటాయించాలని వారు అన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువకులు ముందు కొచ్చి కులమతాలకు అతీతంగా క్రీడల్లో పాల్గొని క్రీడల్లో విజయం సాధించేందుకు పది సంవత్సరాలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ప్రతిష్ ,చంటి, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షర్, వినయ్ రమేష్ పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలకేంద్రంతో పాటు గోవర్ధనగిరి, సంగి నేనిపల్లి, బొల్లారం తదితర గ్రామాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో ,రన్నింగ్,ముగ్గులు, పాటలు పోటీలను నిర్వహించారు. విజేతలకుఆయాగ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు బహుమతులను ప్రదానం చేశారు.

పానగల్ : డీవైఎఫ్ఐ, ఐద్వా మహిళా సంఘం, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పానగల్ మండలంలో రేమద్దుల, తెల్ల రాళ్లపల్లి, తెల్ల రాళ్లపల్లితండా.గ్రామాల్లో సంక్రాంతి కీడు ఉత్సవాలు నిర్వహించారు మూడురోజులు పాటు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు.



ముగ్గుల పోటీలు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్. ఎద్దుల బండ్లు సంస్కృతి కార్యక్రమాలు పాటలు, ఆటలు క్రీడాఉత్సవాలను నిర్వహించారు. నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సంబంధింత గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు బహుమతులను ప్రదానం చేశారు. తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజన ఆధ్వర్యంలో జరిగిన క్రీడా ఉత్సవాల్లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఏం బాల్య నాయక్ ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించాలని సూచించారు గ్రామీణ ప్రాంతంలో కనుమరుగవుతున్న క్రీడా రంగాన్ని బయటికి తీసుకు రావాలని ఉద్దేశంతో ఆటలు నిర్వహించను న్నామ న్నారు. యువతీ, యువకులు చెడు మార్గం పోకుండా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ , వృత్తిదారుల నాయకులు జీ. దేవేందర్ ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ డీవైఎఫ్ఐ నాయకులు కురుమయ్య రైతు సంఘం నాయకులు జములయ్య , సాయిలు, భీముడు , శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- వనపర్తి

జిల్లా కేంద్రంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సంఘం గౌరవాధ్యక్షులు పుట్టాంజనేయులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా ప్రతి కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వాలన్నారు. 60ఏళ్లు నిండిన కార్మికులకు పింఛన్, కార్మికుల పిల్లల చదువులకు స్కాలర్‌షిప్, అడ్డా ప్రాంతాల్లో షెడ్లు మరుగుదొడ్లు తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వాళ్లకు ఐదు లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మదన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఉపాధ్యక్షులు డీ. కురుమన్న కే వెంకటయ్య, శ్రీను ,నరేందర్, ఓంకారం ,వసంత్, బాలస్వామి,బీ కురుమయ్య మన్యం, పీ. ఆంజనేయులు , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐదువేలు ఆర్థికసాయం

నవతెలంగాణ - వీపనగండ్ల



మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన బోరెల్లి, కాశయ్య ప్రమాదానికి గురై కాలు ఆపరేషన్ చేయించున్న బాధితుడిని ఆదుకోవాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి బీఆర్ఎస్ గ్రామ నాయకులు తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అందజేసిన రూ.5000ల నగదును బాధితుడి కుటుం బానికి సారంగ జయప్రకాష్, నారాయణ, కోడి శ్రీను, బిచ్చన్న యాదవ్ అం దించి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

కొత్తకోట : కొత్తకోట పట్టణం 14 వ వార్డుకు చెందిన నారమాన్ నాగమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జేఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్చంద సేవా సంస్థ నిర్వాహకులు బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటిక) నిమిత్తం రెండు వేల ఐదు వందలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు పీ ప్రశాంత్, గాడీల ప్రశాంత్ , ఆనందం, జయన్న, కండక్టర్ బాబు, రత్నం, శ్రీను, జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు అమృతరాజు, సునీల్ కుమార్, సతీష్ రాజు, మహిమ రాజు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల



నవతెలంగాణ - పెబ్బేర్

మండలంలోని పెంచికలపాడులో జనసేన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వనపర్తి జనసేన కో- ఆర్డినేటర్ ముకుంద నాయుడు పాల్గొని జనం కోసం జనసేన కార్యక్రమం పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముకుందనాయుడు మాట్లాడుతూ ఈ వారం నుంచి వనపర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో జనం కోసం జనసేన కార్యక్రమం పేరుతో పర్యటన మొదలు చేసి పార్టీ సిద్ధాం తాలు ఆశయాలను ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణలో పోటీ చేయడానికి పార్టీ సిద్ధంగా ఉందన్నారు. సామాజిక న్యాయం సాధించే విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికీ పెద్దపీట వేస్తూ రాజ్యా ధికారానికి అందరినీ చేరువ చేస్తామని, ఈ భావాలను ప్రజలకు వెల్లడించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సురేశ్ నాయుడు, నరేష్,జీ. నరసింహ, రామ గోవిందు, అశోక్ కుమార్, యోగి నాయుడు, హరీష్ శంకర్, భాస్కర్, శ్రీదర్, నవీన్ నాయుడు, రాజేష్ కుమార్, సంజీవ్, విష్ణు, గణేష్, బన్నీ శివ, హేమ వర్ధన్ నాయుడు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టరేట్ ఏవో అధికారులు

కందనూలు : నాగర్ కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, డిఆర్డిఓ నర్సింగరావు, సిపిఓ భూపాల్ రెడ్డి లు ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలపై బాధితులు ఫిర్యాదులను అందించారు.మొత్తం 6 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఫిర్యాదులను సంబందిత శాఖ అధికారులకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని శాఖల అధికారులకు కోరారు.వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీ లో నివాసముండే చరణ్ సింగ్ ప్రమాదవశాత్తు కాలికి దెబ్బ తగిలి మంచానపడ్డ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు సోమవారం నాడు బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయంగా పదివేల రూపాయలు ఇచ్చి తన కుటుంబానికి నేనున్నానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, సాయి నగర్ కాలనీ కౌన్సిలర్ శ్రీమతి సుంకరి నిర్మల బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కంటి చూపుతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరికి 'కంటి వెలుగు'

నవ తెలంగాణ- కందనూలు.

కంటి చూపుతో బాధ పడుతున్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగులో పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సూచించారు. సోమవారం కంటివెలుగు కార్యక్రమ సన్నద్ధత పై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లు, వైద్య అధికారులతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా సెక్రెటరేయట్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డి.జి.పి అంజనీ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో కంటివేలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని ఆ రోజు రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులు అందరూ ఖమ్మం లో వుంటారు కాబట్టి మిగిలిన 32 జిల్లాలలో 19వ తేదీన ఉదయం 9 గంటలకు అన్ని బృందాల ద్వారా ప్రారంభించుకోవాలని మార్పు సూచించారు. ప్రారంభ రోజుల్లో అందరూ ఒకేసారి చూపించుకోడానికి వస్తారని అలాకాకుండా రోజుకు 120 నుండి 130 మందిని రప్పించుకొని చేసేవిధంగా చూసుకోవాలన్నారు. జనాలు ఎక్కువై సమస్య తలెత్తకుండా పోలీస్ శాఖ వారు ఒకరిద్దరు పోలీస్ సిబ్బందిని ప్రతి సెంటర్ లో విధులు నిర్వహించేవిధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. 15 లక్షల దగ్గరి చూపు అద్దాలు ఇప్పటికే జిల్లాలకు



పంపించడం జరిగిందని, దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి అక్కడే కంటి అద్దాలు ఇచ్చి పంపించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వేలుగు కార్యక్రమ సన్నద్ధత విషయంలో తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని 19వ తేదీన జిల్లాలలో ప్రారంభించుకోడానికి సిద్ధంగా ఉండాలన్నారు.జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కంటి వెలుగు మారిన షెడ్యూల్ ప్రకారం నాగరకర్నూల్ జిల్లాలో జనవరి 19వ తేదీన ఉదయం 9.00 గంటలకు జిల్లాలో 50 చోట్ల ఏకకాలంలో కంటి వైద్య శిబిరాలు ప్రారంభించేందుకు అన్నీ ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాకు అవసరమైన కంటి వైద్య బృందాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, వైద్య శిబిరాలకు అవసరమైన యంత్రాలు, కంటి చూపు అద్దాలు అన్ని చేరుకున్నాయన్నారు. శిబిరాల ఏర్పాటుకు కావలసిన స్థలం, మౌళిక సదుపాయాలు టేబుళ్లు, టెంటు, మంచినీటి సౌకర్యం తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. మొదటి వారం రోజులు వైద్య శిబిరాలు నిర్వహించే గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో కంటి సమస్య ఉనవాళ్లను సమీకరించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. కంటి వైద్య శిబిరాలు ఎదో నామమాత్రంగా కాకుండా నాణ్యత తో ఉండేవిధంగా ఎక్కడ ఎలాంటి అలసత్వానికి తావులేకుండా చూసేందుకు ఒక క్వాలిటీ కంట్రోల్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందం ప్రతిరోజు జిల్లాలో పర్యటిస్తూ నాణ్యతను పరిశీలిస్తదన్నారు. ఎక్కడైన ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకునేవిధంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంటివెలుగు కు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబరు 08540 - 230201 కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని తెలుయజేశారు. పూర్తి సన్నద్ధత లో భాగంగా రేపు నియోజకవర్గాల వారిగా కంటి వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, పంచాయతి సెక్రటరీలకు మరోమారు అవగాహన సదస్సు నిర్వహించి డ్రై రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ అంజనీ కుమార్, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రీజ్వీ, హెల్త్ కమిషనర్ శ్వేతా మహంతి, జిల్లా నుండి జిల్లా ఎస్పీ కె. మనోహర్, ఆదనపు కలెక్టర్ మను చౌదరి, జిల్లా వైద్య అధికారి డా. సుధాకర్ లాల్, డి.పి.ఓ కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

'నా జీవితం అచ్చంపేట ప్రజలకు అంకితం'

నవతెలంగాణ అచ్చంపేట రూరల్

నా జీవితం అచ్చంపేట ప్రజలకు అంకితం అని అచ్చంపేట ఎమ్మెల్యే మరియు ప్రభుత్వం డాక్టర్ గువ్వల బాలరాజు సోమవారం నాడు తెలిపారు సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీ మరియు ఇతర వార్డులలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఆదరించి నాపై నమ్మకంతో నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటాను అని, ఎవరికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి వెంటనే పరిష్కరిస్తున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు సుంకరి నిర్మల బాలరాజ్, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది : ఎర్ర శేఖర్.

నవతెలంగాణ - ఊర్కొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని.. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. సోమవారం ఆపద్బాంధవుడు, పేదల పెన్నిధి మాధారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో డీఎన్ఆర్ అభిమానులు 103 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ప్రజల్లో ఆధార అభిమానులను చూరగొని, తనదైన శైలిలో ముందుకు వెళుతున్న నిఖిల్ రెడ్డికి ప్రజలు సహకరించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఇక్కడ బాధిత కుటుంబాలకు తను ఆర్థికంగా సాయం చేస్తూ ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇలాంటి నాయకుడు ఉండడం మండల ప్రజల అదృష్టమని, ఇలాంటి నాయకులు ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో ఉండటం వల్ల పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడతారని, ఆయన ఆశయ సాధనలో తను కూడా పాలుపంచుకొని ముందుకు వెళ్తానని ఇలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డీఎన్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి మోజులో మరో ప్రియుడి హతం

నవతెలంగాణ- బిజినేపల్లి

బిజినేపల్లి మండలంలో వట్టెం గ్రామానికి చెందిన కావాలి కారు అయినా బోడ మన్నెంకొండ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో మర్డర్ కేసు నమోదు చేయబడింది చనిపోయిన వ్యక్తి శ్రీ రవికుమార్ తాడిపర్తి వట్టెం గ్రామంలో కృష్ణమ్మతో కలిసి సహజీవనం కానీ కృష్ణమ్మ రవికుమార్ కి మద్య తాగిన మైకంలో కొట్టేవాడని తెలిసింది. మరియు కృష్ణమ్మ శ్రీనివాసు అనే వ్యక్తులతో అక్రమ సంబంధం కలిగి ఉంది అనే అనుమానంతో రవికుమార్ కృష్ణమ్మతో కొట్టేవాడని తెలిసింది. కృష్ణ మనం శ్రీనివాసు ఆదివారం మధ్య రాత్రి బండ రాయితో కొట్టి చంపాడని అనుమానంతో కేసు నమోదు చేశారు.

ఉర్సు షరీఫ్ ఉత్సవాల గోడ పత్రిక విడుదల

నవతెలంగాణ- వంగూరు

మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి నెల్లిగుట్ట పై జరుగు ఉర్సు షరీఫ్ 72 వ ఉత్సవాల సందర్భంగా సర్పంచ్ సరిత జంగయ్య ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టంపల్లి తండా సర్పంచ్ బుజ్జి సూర్యనాయిక్, సర్వారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పుల్లయ్య ,దేవస్థాన కమిటీ చైర్మన్ మన్సూర్ ఖాన్,సభ్యులు అంతయ్య,భద్యానాయక్,బాల్ లక్మయ్య, జగన్, ఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

జిల్లా దళిత సంఘాలతో నిజనిర్ధారణ కమిటీ

బిజినేపల్లి : బిజినపల్లి మండలం రెక్యతాండకు చెందిన వాల్యా నాయక్ పై దాడి చేసిన చిన్నారెడ్డి కృష్ణారెడ్డి తిరుపతిరెడ్డి స్వామిలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నిజ నిజారణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా అక్కడున్న రెడ్లు గిరిజనుల పైన దాడి చేయడం సరైనది కాదని ఇలాంటివి చేయడం చట్ట వ్యతిరేకమైన చర్య, ప్రభుత్వం వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నారెడ్డి . కృష్ణారెడ్డి మహాదేవుని పేట గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి ,స్వామీలు కలిసి అకారణంగా వాల్యానాయక్ పై కులం పేరుతో దూషించి చంపడానికి ప్రయత్నం చేసినారు నామ మాత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు . దాడి చేసిన వారు ఇచ్చిన ఫిర్యాదు పై వాల్య నాయక్ కుటుంబం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసినారు. ఆ గ్రామాన్ని అట్రాసిటీ విలేజ్ గా ప్రకటించాలని జీవో 105 128 129 ప్రకారం అతనిపై దాడి చేసిన వాళ్లను చట్టపరంగా శిక్షించాలని కమిటీ కోరారు.ఇప్పటికే గ్రామాల్లో దళితులపైన గిరిజనుల పైన నిరంతరం దాడులు కొనసాగుతున్నారు. దీనికి కారణం అధికార పార్టీ చెందిన అగ్రకుల చెందినవారే ఇప్పటికైనా ఈ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్య క్రమం చేపడతామని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు మొల్గర మహేందర్, మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రామచందర్ తెలంగాణ దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు ఎదిరపల్లి కాశన్నలి జగజీవన్ రావు కమిటీ నాయకులు కొత్తపల్లి వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్నలు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు .

వంగూరు : మండలంలోని అన్నారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 15 ,16 తేదీలలో రెండు రోజులపాటు శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని సర్పంచ్ గౌరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం మామిడి తోరణాలతో విద్యుత్ దీపాలతో అలంకరించి మంగళ వాయిద్యాలతో చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు ఇతర వాహనాలు తిప్పి భక్తులు ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ నారిమళ్ళ గోపాల్, వైస్ చైర్మన్ చిన్న చెన్నయ్య లు దాత ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి చెన్నయ్య ఆలయ కమిటీ సలహాదారులు వెంకటస్వామి, పద్మయ్య, కేశవులు, భాస్కర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'టియస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె.శంకర్ ఎన్నిక'

నవతెలంగాణ -కందనూలు



టియస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడిగా టియస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శంకర్ ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఆర్.కృష్ణ, యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగిన టియస్ యుటిఎఫ్ 5వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభల సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆ సందర్భంగా సంఘ నియమావళి ప్రకారం సంఘ ఆర్థిక వ్యవహారాలను పరిశీలించే ఏడుగురు సభ్యులతో కూడిన ఆడిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో నాగర్ కర్నూల్ జిల్లా నుండి రాష్ట్ర సభ్యుడిగా కె.శంకర్ కు స్థానం లభించిందని జిల్లా కమిటీ పక్షాన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ కె.శంకర్ ను వారు అభినందించారు.ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు ఎ.చిన్నయ్య, యం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు బయోడిగ్రేడబుల్ కవర్లు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

పర్యా వరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా డిఆర్డిఓ ఆధ్వర్యంలో కొత్తగా మొక్క జొన్న పిండితో తయారుచేసిన బయోడిగ్రేడబుల్ కవర్లను ఉపయోగించి, ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నివారించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. అచ్చంపేటలోని వినాయక నగర్ కాలనీలో అచ్చంపేట మున్సిపల్ సహకారంతో కొత్తగా ఏర్పాటు చేసిన బయోడిగ్రేడబుల్ ప్రోడక్ట్ కు సంబంధించి స్టాక్ పాయింట్ విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జిల్లా రైతు సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్లతో కలిసి ప్రారంభించారు. బయోడిగ్రేడబుల్ అన్ని రకాల కవర్లను పరిశీలించి మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టిపీడుస్తున్న సమస్యల్లో ప్లాస్టిక్ భూతం అగ్రస్థానంలో ఉందన్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల భూమికి, మానవ ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారిందన్నారు. అచ్చంపేటలో ఈనెల 26 నుండి పూర్తిగా ప్లాస్టిక్ కవర్ల నిషేధం విధిస్తూ అచ్చంపేట మున్సిపల్ తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యే అభినందించారు. పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉంటుందని అందరూ బాధ్యతగా భావించి ప్లాస్టిక్ రహిత అచ్చంపేటగా మార్చడానికి సహకరించాలని కోరారు. అచ్చంపేటలో ఏర్పాటు చేయడం పట్ల కంపెనీ ప్రతినిధులను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, కౌన్సిలర్లు మన్నుపటేల్, అంతటి శివ, గడ్డం రమేష్, ఆకుల లావణ్య వెంకటేష్, సుంకరి నిర్మల బాలరాజు, కాలనీవాసులు శంకర్ లింగం, రామస్వామి, అంతటి శ్రీనివాసులు, నిర్వాహకులు వెంకటేష్ శర్మ, సంతోష్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సంక్రాంతి' సంబురాలు





తెలకపల్లి : మహిళల చైతన్యంతోనే కుటుంబాల, సమాజాభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూలు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐద్వా సిఐటియు ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల(ముగ్గుల పోటీలు)నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు ఐద్వా మండల నాయకురాలు డి చంద్రకళ తో కలిసి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ నాయకులు ఎం ప్రభాకర్, మాకం రామచంద్రయ్య యుటిఎఫ్ నాయకులు కొమ్ము సునీల్ కుమార్, నాయకులు భాస్కర్, టీ రాధా ,జ్ఞానేశ్వరి, పుష్పమ్మ ,భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : మండల ప్రజలు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుతున్నారు. ముగ్గులతో ఇండ్ల ముంగిళ్ళను అలంకరించారు. రైతులు తమ ఎడ్ల బండ్లను ట్రాక్టర్లను అందంగా అలంకరించి దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అదేవిధంగా చిన్నారులు యువకులు పతంగులు ఎగుర వేసి సంబరాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలోని నరసన్న గుట్టపై జాతర నిర్వహించారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కనుమ సోమవారం రావడంతో తెల్లవారు జామున మూడు గంటల నుండి మటన్, చికెన్ షాపుల ముందు జనాలు కిటకిటలాడాయి.

అయిజ : అయిజ ప్రీమియర్ లీగ్ సీజన్ -7 సంక్రాంతి పండగ సందర్భంగా పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు గంటలకు తిక్క వీరేశ్వర స్వామి దేవాలయ మైదానంలో ముగింపు కార్యక్రమం లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అపూర్వ చౌహన్.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ ఉన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని కారువంగా, జమిస్తాపూర్, రాకొండ గట్టునెల్లికుదురు, గడ్డంపల్లి, గౌరెడ్డి పల్లి , నడిగడ్డ పెద్దూరు వట్టిపల్లి పెద్దపల్లి చిన్న ముదునూరు తెలకపల్లి తదితర గ్రామాలలో గ్రామ దేవతల ఆలయ ప్రాంగణాల చుట్టూ ఎడ్ల బండ్లు కట్టి ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు, యువకులు,పాల్గొన్నారు

తిమ్మాజీపేట : మండల ప్రజలు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గులతో ఇండ్ల ముంగిళ్ళను అలంకరించారు. రైతులు తమ ఎడ్ల బండ్లను ట్రాక్టర్లను అందంగా అలంకరించి దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలోని నరసన్న గుట్టపై జాతర నిర్వహించారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

వంగూరు : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో వృషభ రాజుల బల ప్రదర్శన పోటీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సతీమణి గువ్వల అమలా ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రంగాపూర్ గ్రామంలో బండలాగుడు పోటీ కార్యక్రమాలు చేసి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం ఆనవాయితీగా చేస్తామని వైస్ ఎంపీపీ సంధ్యారాణి పేర్కొన్నారు. మొదటి బహుమతి దాత 20 వేలు గున్న సంజీవరెడ్డి, రెండవ బహుమతి దాత వైస్ ఎంపీపీ సంధ్య రాణి12వేలు, మూడవ బహుమతి దాత జక్క సీనయ్య 6 వేలు, నాలుగవ బహుమతి దాత గణేష్ రావు3వేలు, ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలం కేంద్రంలో వివిధ గ్రామాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ ఎడ్లబండ్లతో ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు వినయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఎంపీపీ కొమ్ము మధు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలు ప్రజలను ఎంతో అలరించాయి. ఎద్దులతో (వృషభ రాజులు) బండలాగుడు పోటీలను ఎంపీపీ కొమ్ము మధు ఆదివారం ప్రారంభించారు. గెలుపొందిన వారికి వారు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మండల కురుమయ్య 15 తులాల వెండి, ద్వితీయ బహుమతి విష్ణువర్ధన్ రెడ్డి 10 తులాల వెండి, తృతీయ బహుమతి పెద్దపల్లి వెంకటస్వామి 5 తులాల వెండి గెలుపొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, రైతుబంధు గ్రామ అధ్యక్షులు మధు సాగర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్, నాయకులు శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, రామ్ సాగర్ ,సంతోష్ రెడ్డి , చన్నయ్య వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఈశ్వర్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కే మనోహర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దృఢత్వాన్ని పెంచుతాయని అందుకే నేటి సమాజంలో యువకులందరూ చెడు మార్గం వైపు పోకుండా క్రీడలలో రాణించాలని అన్నారు సంక్రాంతి పర్వదినం సందర్భంగా దేశంలో ఎక్కడెక్కడో పనిచేస్తున్న యువకులందరూ వారి వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారు గనుక ఈ సందర్భాలలో క్రీడల వైపు యువతను మళ్లించడానికి ఈ స్మారక క్రికెట్ టోర్నీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ టోర్నీ లో ఫస్ట్ గెలిచిన మ్యాచ్ ఆర్ సి సి తుమ్మల్సూర్ కు లక్ష రూపాయల బహుమతిని మరియు రెండవ స్థానంలో శ్రీకర్ హాస్పిటల్ నాగర్ కర్నూల్ నిలిచిన మ్యాచ్ కు 50 వేల రూపాయలు బహుమతులు ప్రధానం చేయబడతాయని నిర్వాహకులు తెలిపారు.

కబడ్డీ పోటీల్లో ఆడుతూ యువకుడు కుప్పకూలి మృత్యువాత..!

నవతెలంగాణ -కందనూలు.

సంక్రాంతి పర్వదినాన ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీల్లో ఆడుతూ యువకుడు కుప్పకూలి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా గన్యాగుల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సంక్రాంతి సందర్భంగా కనుమ రోజు గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించగా పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. కాగా గ్రామానికి చెందిన మహేష్(21) అనే యువకుడు కబడ్డీ ఆడుతూనే కుప్ప కూలాడు. వెంటనే గ్రామస్తులు జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

నిజాలు నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ'

ఊరుకొండ : నిజాలు నిర్భయంగా రాసే పత్రిక "నవతెలంగాణ" అని జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. ఆదివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఊరుకొండ మండల పరిధిలోని రెవల్లి గ్రామానికి వచ్చిన జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ ఊర్కొండ నవతెలంగాణ క్యాలెండర్ ను ఊరుకొండ మండల నవతెలంగాణ విలేకరి, ఊరుకొండ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు గువ్వ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, కో ఆప్షన్ నెంబర్ ఖలీల్ పాషా, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరా రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం'

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామం బస్టాండ్ చౌరస్తాలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ హాజరై వారు శంకుస్థాపన చేశారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి స్థానిక గ్రామ సర్పంచ్ దశరథం నాయక్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తున్న ఎన్నికల హామీని విస్మరించిందన్నారు భగత్ సింగ్ దేశ సమగ్రత కోసం సమైక్యత కోసం సమాన విద్య ఉపాధి అవకాశాల కోసం తాను జీవితాన్ని బలిదానం చేస్తే నేటి పాలకులు వాటిని తుంగలో తొక్కి మతాల పేరా కులాల పేరుతో ఇచ్చిన రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. దేశ రాజకీయాల్లో యువతకు సరైనటువంటి ప్రాధాన్యత లేదన్నారు. ఉద్యోగాల కల్పన చేయక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ చంద్ర నాయక్,సేవ్య నాయక్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బంకల సతీష్, ముంతాజ్ అలీ, గోపాల్, శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ లో భారీ చోరీ.

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దొంగలు హల్చల్ చేశారు. ఓకే రోజు పలు ఇంట్లో భారీ చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ వెనక ఉన్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇంట్లో చేసుకుంది. తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంలో మురళీమోహన్ చారి ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కాగా ఇంటికి తాళం వేసి ఈ నెల12 సాయంత్రం రాయలసీమ ప్రాంతంలోని ప్రొద్దుటూరు కు పండక్కి వెళ్ళారు. తిరిగి సోమవారం తెల్లవారు జామున ఇంటికి వచ్చి చూసేసరికి ఇల్లు తాళం తీసి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సిసి టివి ఫుటేజ్ ఆధారంగా ఈ నెల 12 దొంగతనం జరిగినట్లు గుర్తించారు. అదే రోజు మరో 2 ఇళ్లల్లో దొంగతనాలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే క్లూస్ టీం రప్పించి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. సుమారు 6 తులాల బంగారం నాలుగు కిలోల వెండి 80వేలు నగదు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండల కేంద్రంలో చాకలి లింగమయ్య చనిపోవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య అంకు సురేందర్ చిలకేశ్వరం శ్రీనివాస్ లు వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 5 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. వారి వెంట రజక సంఘం మండల నాయకులు సాయిలు ఉన్నారు.

అంగరంగ వైభవంగా ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



ఉమామహేశ్వర భోగ మహేశ్వరం లో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ తెలిపారు. ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మరియు ఆయన సతీమణి గువ్వల అమల కుటుంబ సభ్యులతో సహా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఫరిడ విల్లిన మతసామరస్యం

నవతెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని ఎత్తం గ్రామ సమీపంలో గల రామలింగేశ్వర స్వామి గట్టు దగ్గర ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవ కార్యక్రమంలో భాగంగా భక్తుల ఆకలి దప్పులు తీర్చేందుకు మతసామరస్యానికి ప్రతీక గా ఎత్తం గ్రామ ఎం.డి.పాషా భాయ్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ భక్తుల ఆధరణ పొందుతున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ తన కష్టం లోని కొంత సంపాదనను అన్నదాన కార్యక్రమానికి వెచ్చిస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని పాషా బాయ్ అన్నారు. తమ వీరాభిమాని అయిన పవన్ కళ్యాణ్ చూపిన ప్రజాసేవ మార్గంలోనే నడుచుకుంటున్నామని, భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మరియు హిందూ ముస్లిం సోదరులపై ఉండాలని పాషా బాయ్ కోరారు.

విశ్వనాథ శాస్త్రికి "పురోహిత భాస్కర" పురస్కారం

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా నందివడ్డేమాన్ శ్రీ నందీశ్వర శనీశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు గవ్వమఠం విశ్వనాథ్ శాస్త్రీ గత 30సం. లుగా సమాజంలో పౌరోహితం మరియు అర్చకత్వం నిర్వహిస్తూ శ్రీశైలం,కాశీ మరియు సనాతన హిందూ ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విశేష సేవలందిస్తున్నారు. డా.గవ్వమఠం విశ్వనాథ్ శాస్త్రీగారి సేవలను గుర్తిస్తూ శ్రీశైల జగద్గురు పండితారాధ్య మహాపీఠం తరుపున శ్రీశైల సూర్యసింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డా. చన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య స్వామిజీ (పీఠాధిపతి) గారి ద్వాదశ వార్షిక పీఠారోహణం మరియు జన్మ సువర్ణమహోత్సవ సందర్భంలో వారి అమృతహస్తముల ద్వారా "పురోహిత భాస్కర" అను ప్రస్కార బిరుదుతో సత్కరించి ఆశీర్వదించారు. డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తెలుగు, కర్ణాటక, హిందీ భాషలలో సాంప్రదాయ రీతిలో పూజా సంస్కారాలను విశేషంగా నిర్వహిస్తున్నారు. అర్చక స్వాములకు నిర్ధారణ జరిగేపలు పరీక్షలలో పర్యవేక్షకులుగా నిర్వహిస్తున్నారన్నారు. సమాజ హితం కోరుతూ శనేశ్వర దేవాలయం లో 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక హిందూ పరిజ్ఞాన సామాజిక సేవలో ముందున్నారని వారు విశేషంగా వేద ఆశీర్వచనం అందజేశారు. గతంలో కూడా గతం లో డాక్టరేట్,పలు అవార్డులు, అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల ఆలయ ఉప ప్రధాన అర్చకులు గవ్వ మఠం శ్రీశైలం, ఆయన కుటుంబ సభ్యులు ,కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ , కాశీ అర్చకులు విశేషంగా పాల్గొన్నారు.

'బహుజన రాజ్యాధికారమే లక్ష్యం'

ఊరుకొండ : బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని మండల బహుజన నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఊర్కొండ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోగల అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భావి భారత ప్రధాని, కుమారి బెహెన్ జీ మాయావతి గారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనిమీగారి చరణ్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, జంగిటి ఆంజనేయులు మండల కోశాధికారి, ఆంకురి హరీష్ మండల ప్రధాన కార్యదర్శి, గువ్వ మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి, బీఎస్పీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డిపిఓ కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీచుపల్లి జమ్మి చెడు కార్తీక్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ గ్రామపంచాయతీ వర్కర్స్ 2023 నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. గద్వాల పట్టణంలోని డీపీఓ వారి చేతుల మీదుగా 2023 నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు బిచుపల్లి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్, వెంకట్రాంరెడ్డి రాఘవేంద్ర, గణేష్, బీమన్న జమన్న తదితరులు పాల్గొన్నారు.



రైతు కమిటీ అధ్వర్యంల ఎద్దుల బండి లాగుల పాటీలు..

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం ఉడిమిల్ల గ్రామంలో సంక్రాంతి పండుగ ను పురస్క రించుకొని రైతు కమిటీ అధ్వర్యంలో ఎద్దుల బండి లాగుల పోటిలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శారద భాస్కర్ ఎద్దుల బండి లాగుల పోటిలను ప్రారంభించారు.మొదటి బహుమతి విజేత లింగాల కు చెందిన రైతు కోడెల చిన్నయ్య మొదటి బహుమతి 20,016 రూపాయలు, రెండవ బహుమతి విజేత ఎమిరెడ్డి గ్రామానికి చెందిన దుడ్డు పాపయ్య బహుమతి 15 వేల పదహార్లు, మూడవ బహుమతి విజేత రైతు రాగి చంద్రయ్య బహుమతి 10,116 ,నాలుగవ బహుమతి విజేత రైతు ధైలుగోపి బహుమతి 6,016 రూపాయలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు శ్రీనివాసులుకలుముల నాసరయ్య , అమ్రాబాద్ ప్రజా సంఘాల జెఎసి నాయకులు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుబాలకిష్టయ్య,నిర్వాహకులు నాగిరెడ్డి, వెంకట్గ్రామ పెద్దలు,యువకులు, ప్రజలు అమ్రాబాద్, పదర మండలాల ఉన్నారు.

ప్రజావాణికి 3 ఫిర్యాదులు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు చట్ట ప్రకారంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని అన్నారు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలని అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్న పూర్వపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియపరచాలని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100,112 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

బాధితుడికి ఎల్ఓసి లెటర్ అందజేత

తిమ్మాజీపేట : నరాల సంబంధిత సమస్యతో బాధపడుతున్న రాజమోని మల్లేశ్ మెరుగైన వైద్య చికిత్స కొసం లక్ష రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అందజేశారు. తిమ్మజిపెట మండలంలోని కొడుపర్తి గ్రామానికీ చెందిన రాజమోని మల్లేశ్ గత కొన్ని రోజులుగా నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేక పోయారు. స్థానిక నేతలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తన సిఫార్స్ మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు ఎల్ఓసి లెటర్ మంజూరు చేయించారు. సోమవారం గ్రామ పార్టీ నాయకులు బాలస్వామి అందజేశారు.

కట్టుకున్న వాడే కడ తీర్చారు

గట్టు : కట్టుకున్న వాడే కడ తీర్చారు సంఘటన గట్టు మండల పరిధిలోని ఇందువాసి గ్రామంలో ఆదివారం రాత్రి భార్య భర్తల మధ్య చిన్న గొడవ పుట్టింటికి వెళ్తానని భార్య చాంద్ బి (35) భర్తను అడిగింది. ఇప్పుడెందుకు పోతావని భర్త ఎండి కాసిమ్ అడగడంతో చిన్న గొడవ అయ్యింది. కోపంతో చున్ని తీసుకొని గొంతుకు బిగించి చంపేశాడు. ఈ విషయం సోమవారం ఉదయం గ్రామస్తులు గట్టు ఎస్సై పవన్ కుమార్ కు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశారు. విషయం తెలుసుకున్న గట్టు ఎస్ఐ తన పోలీసు బృందంతో ఇందువాసి గ్రామానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. మృతురాలు తండ్రి ఎండి మదర్ సాబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. గద్వాల్ సీఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- మక్తల్

మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి రూపొందించిన నూతన సంవత్సర. 2023. సంవత్సరం క్యాలెండర్ ను ఆయన అభిమానులు, నేతలు, అనుచరులు ఆవిష్కరించారు. పట్టణంలోని స్థానిక ఐబి అతిధి గ్రామ వద్ద కొత్తకోట దయాకర్ రెడ్డి క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. మక్తల్ నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికల్లో కొత్తకోట దయాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయమన్నారు.ఆయన హయాంలోనే మక్తల్ లో పలు అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఇంటింటికి పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, సిద్ధార్థ రెడ్డి, బండారి భీమేష్, మోహన్ రెడ్డి, ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, పేట చెన్నప్ప, భూత్పూర్ చంద్రకాంత్, గొల్లపల్లి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్

రాష్ట్ర అధ్యక్షునిగా కె.జంగయ్య ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ- తిమ్మాజీపేట

జడ్పీహెచ్ఎస్ తిమ్మాజీపేట పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కె.జంగయ్య టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టీఎస్ యుటిఎఫ్ తిమ్మాజీపేట మండల కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలో చివరి రోజు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక లో రాష్ట్ర అధ్యక్షులు గా కె.జంగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి గా చావ రవి ని ఎన్నిక కాగా మొత్తం 151 మంది సభ్యులతో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నుకున్నారు.మన మండలంలో పని చేసే ఉపాధ్యాయుడు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల తిమ్మాజీపేట్ యుటిఎఫ్ అధ్యక్షులు ఎండి నసీర్ ప్రధాన కార్యదర్శి ఎమ్ శ్రీనివాస్, నాయకులు హారిక, రాధాకృష్ణ, లక్ష్మణ్, సమీర్, అశోక్, నవీన్, లక్ష్మీకాంత్, రామాంజనేయులు, శివశంకర్, లలిత, గీతవాని తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

నవతెలంగాణ- వెల్దండ

అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమానికి బయలుదేరుతున్న ఎఐసిసి సంయుక్త కార్యదర్శి,యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్లవారు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డిలకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ లు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులు తక్కళ్ళపల్లి శేఖర్,చంద్రకాంత్ రెడ్డి, భీమిడి రామకృష్ణ రెడ్డి,తరుణ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను,యువజన,నాయకులు కొండల్ యాదవ్,అంజి యాదవ్,వంశీ,శ్రీకాంత్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిర్యాదులను త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతాం : ఆర్డీఓ రాములు

నవతెలంగాణ - ధరూర్

ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఆర్డీఓ రాములు అన్నారు.సోమవారం వివిధ సమస్యల పై పిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి ద్వారా 25 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్ లకు సంబంధించిన పిర్యాదులు అన్నింటిని సంబంధిత శాఖలకు పంపించి , వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతామని పిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎ ఓ యాదగిరి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలి

- మంత్రి హరీష్ రావు, సీ.ఎస్ శాంతికుమారి

నవతెలంగాణ ధరూర్ /నారాయణపేట టౌన్

కంటి వెలుగు శిబిరాలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలి. మంత్రి హరీష్ రావు, సీ.ఎస్ శాంతికుమారి . వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు 18 న ఖమ్మంలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి. జిల్లాలలో 19 న ఉదయం 9 . 00 గంటలకు శిబిరాల ప్రారంభోత్సవాలు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సాఫీగా సాగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి టి.హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి హరీష్ రావు, సీ.ఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ సమీక్ష నిర్వహిస్తూ పలు సూచనలు చేశారు. ఈ నెల 18 వ తేదీన ఖమ్మం జిల్లా లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మధ్యాహ్నం ఒంటి గంటకు కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఆ మరుసటి రోజైన 19 వ తేదీన మిగతా అన్ని జిల్లాలలో ఉదయం 9 . 00 గంటలకు కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎక్కడికక్కడ మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆహ్వానించి నిర్దేశిత ప్రాంతాల్లో శిబిరాలు ప్రారంభించాలని కలెక్టర్లకు సూచించారు. శిబిరాల వద్ద తోపులాటలు,గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. ప్రతి శిబిరం వద్ద తగు సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. శిబిరాల వద్ద ఒకేసారి ప్రజలు గుమిగూడకుండా ప్రణాళికాబద్ధంగా, క్రమ పద్ధతిలో కంటి పరీక్షలు నిర్వహించుకునేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 19 నాడు ప్రారంబమయ్యే కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఏర్పట్లు చేయాలనీ, ప్రతి కేంద్రంలో మాఫ్ డ్రిల్ గా ట్రయల్ రన్ నిర్వహించాలని, టీం అందరు ముందే వచ్చి కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని , గ్రామాల్లో, మున్సిపాలిటి ల లో మైక్ లద్వార ప్రతి ఒక్కరికి సమాచారం చేరేలా ప్రచారం చేయాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్, అర్ డి ఓ రాములు, డాక్టర్ శశి కళ, డాక్టర్ .సిద్దప్ప మున్సిపల్ కమీషనర్ లు నరసిహులు, దయానందు డిజిపి అంజనీ కుమార్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, హెల్త్ కమిషనర్ శ్వేతా మహంతి, జిల్లా నుండి అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు, డిఎస్పి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు సునీత ,పూర్ణచందర్ పాల్గొన్నారు.





గ్రామగ్రామన సంక్రాంతి సంబురం



అయిజ : అయిజ మండలం కిష్టాపురం గ్రామంలో భజరంగ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు పోటీలో 5 మంది విజేతలు కు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి: 3016/- కళ్యాణి, రెండవ బహుమతి:2016/- శివ లీల,మూడవ బహుమతి:1516/- సరిత, నాలుగవ బహుమతి:1000/- మహేశ్వరీ, ఐదవ బహుమతి గీత:516/-, దాతల సహకారంతో వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకన్న, ఉప సర్పంచ్ రంగమ్మ వార్డ్ నెంబర్లు,కుమ్మరి రాజు,గొల్ల నరేంద్ర,కుర్వ ఉరుకుందు, కుమ్మరి పెద్ద లక్ష్మీపతి,పాల్గొన్నారు.

ధరూర్ : గద్వాల పట్టణం లోని చింతలపేట వార్డ్ కౌన్సిలర్ కృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. కౌన్సిలర్ కృష్ణ ఎమ్మెల్యే కి, చైర్మన్ గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చైర్మన్ మహిళలు యువతి వేసిన ముగ్గులను పరిశీలించిన జరిగినది ముగ్గులు పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ,విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ కృష్ణ, నాగిరెడ్డి దౌలు శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రిజ్వాన్, రాజు, నరసింహ పరశురాముడు మహిళలు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్వ : నర్వ మండలం లోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. నర్వ మండలం లో ని లంకాల గ్రామంలో కాంగ్రెస్ పార్టి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన వారికి మొదటి,రెండవ,మూడవ బహుమతులను ప్రదానం చేశారు. అదెవిదంగాఎల్లంపల్లి గ్రామంలో కబ్బడ్డి పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య, బీసం వెంకటయ్య, కిసాన్ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి దొరకుంట కృష్ణయ్య, పాలెం శ్రీను, కురుమూర్తి,జాకీర్ హుస్సేన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధరూర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గద్వాల పట్టణం టీఎన్జీవో హాలు నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మద మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన రంగు రంగుల ముగ్గులు వేయటం మన సంస్కృతి సంప్రదాయలకు చిహ్నం గా నిలుస్తుందన్నారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి ఘటన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బత్తలయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే గ్రామీణులు మూడు రోజులు నిర్వహించే పండగ కావడంతో పల్లెలకు చేరుకున్నారు.

నర్వ: నర్వ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కబడ్డీ టోర్నమెంట్లో లో మూలమల్ల, పెద్ద కడుమూర్, బెక్కరపల్లి, గార్లపాడు గ్రామాల జట్లు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమం లో ఎం లక్ష్మణ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్, దండు అయ్యప్ప బిఆర్ఎస్ నాయకులు,చెన్నప్ప సర్పంచ్ ఎల్లంపల్లి,రవి పెద్దకడుమూరు లు విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, హనుమాన్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడిగా కర్ని గోపి

మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడిగా కర్ని గోపి జై భవాని మాత తాపీ మేస్త్రీ సంఘం మక్తల్ మండల అధ్యక్షుడుగా కర్ని గోపి(గోవర్ధన్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా ఎలిగండ్ల బాలప్పను ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక నల్లజానమ్మ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో సుమారు వందమంది పైగా మేస్త్రీ లు పాల్గొన్నారు. సీనియర్ మేస్త్రీలు కావలి తాయప్ప, తిరుపతి కిష్టప్ప, కావలి సాయిలు మేస్త్రీ, తోక హన్మంతు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అధ్యక్షుడు గా కర్ని గోపి, ఉపాధ్యక్షుడుగా ఎలిగండ్ల బాలప్ప ను అందరూ ముక్తకంఠంతో ఎన్నుకున్నారు. ఇతర కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటామని తెలిపారు. సమావేశంలో మేస్త్రీ సంఘం సభ్యులు వి. వెంకటేష్, రాంరెడ్డి, క్రిష్ణ, తోకరాజు, అనిల్, కొండయ్య, శివాజీ, తాయప్ప, పాల్గొన్నారు.

నర్సింహులును పరామర్శ

ధరూర్ : కేటి దొడ్డి మండల పరిధిలో చింతలకుంట గ్రామానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు బోలుబండి తంద్రి నర్సింహులు గత కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండలం నాయకులు అంజి మరియు గ్రామ కమిటీ నాయకులు సొమవారం రాయచూర్ జిల్లాలోని నవోదయ హాస్పిటల్ లో పరామర్శించారు. అక్కడున్న డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.కార్యక్రమంలో, గ్రామ అధ్యక్షుడు భీమన్న గౌడ్,ఏసు, దస్తగిరి గౌడ్, ఉపాధ్యక్షుడు రాము,భీమేష్, తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయ స్వామి జాతర మహోత్సవంలో గోంగళ్ళ రంజిత్ కుమార్ హాజరు

గట్టు : మండల పరిధిలోని అరగిద్ద గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా స్వామివారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల పట్ల మరియు రైతుల పట్ల స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు హనుమంతు, నరసింహులు,మల్దకల్, జమ్మన్న,చిన్న ఈరన్న,దుబ్బన్న,జమ్మన్న, పయప్ప, బత్తలన్న, రామాంజనేయులు, ఫోటో బాసన్న,రేపల్లె రంగన్న,రేపల్లె నల్లన్న, వెంకటేష్,లతో పాటు...కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మల్దకల్ మండలం అధ్యక్షుడు విష్ణు,ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, ఉల్లిగపల్లి లక్ష్మన్న, గోపాల్,ఆశన్న,కేటి దొడ్డి మండలం నాయకులు అంజి,ఏసు,రాము, ఏల్లేశ్,ఉపేంద్ర,వెంకటేష్,గ్రామ అధ్యక్షుడు భీమన్న గౌడ్,దస్తగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతరకు ఎమ్మెల్యే హాజరు

అయిజ : అయిజ మండల పరిధిలోని కేశవరం గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులు యువకులు ఎమ్మెల్యేకి , అజయ్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం చిన్న ఉర్కుందు ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్ళి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, సేవా దళం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

21న ఉద్యమ కారుల సభ

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని బీఎస్పీ ఆఫీస్ లో గద్వాల నియోజకవర్గం బహుజన సమాజ్ వాది పార్టీ ఇంచార్జి శ్రీ సీసల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 1969 ఉద్యామకారు లను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ తరపున డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి దశ ఉద్యమ కారులను కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయినట్టు నటిస్తుంది, 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమమే మలి దశ ఉద్యమానికి ప్రాణం పోసింది .1969 ఉద్యమ స్ఫూర్తి తో నే మలి దశ ఉద్యమం కొనసాగి , తెలంగాణ రాష్ట్రము ఏర్పడింది , తెలంగాణ రాష్ట్ర సాధన లో ఎందరో అమరులు అయినారు , 1969 ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తిస్తుంది అని తెలంగాణ వచ్చిన తొలి నాళ్లలో కెసిఆర్ గారు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర శాసన సభ లో ప్రకటించారు కానీ నేటి వరకు కెసిఆర్ మాటలు కేవలం కల్పితాలుగ మిగిలి పోయాయని ఆరోపించారు.ఈ నెల జనవరి 21 వ తేదీన రవీంద్రా భారతి హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమ కారుల సభ ను తప్పక విజయవంతం చేయాలని కొరడమైనది . 21 జనవరి సభ కు అన్ని ప్రతిపక్ష పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయి.ఈ కారిక్రమములో 1969 ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు కే మోహన్ రావు , కే. వెంకటరామిరెడ్డి ,రవి కిరణ్ వెంకట్రామయ్య , సోమనాద్రి ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ శ్రీ రామి రెడ్డి,పార్టీ తరపున ఎల్కూర్ అనిల్, మనికుమార్ , గోపాల్ రెడ్డి తదితరులున్నారు.

ప్రకృతి వైపరీత్యాల వల్ల పప్పు సెనగ దిగుబడి తగ్గింది

ఉండవెల్లి : పప్పు సెనగ పంట దిగుబడిని అధికారులు సోమవారం నాడు పంట దగ్గరకు చేరుకొని అంచనా వేశారు. వ్యవసాయ డివిజనల్ సంచాలకులు ఎం చక్రి నాయక బైరాపురం గ్రామంలోని పప్పు సేన పంట పొలం దగ్గర చేరి దిగుబడిన అంచనా వేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దిగుబడి తగ్గినట్లు ఎకరానికి రెండున్నర కింటాలు పంట వచ్చిందని అధికారులు వెల్లడించారు. పూత దశలో వర్ష ప్రభావం వల్ల పంట దిగుబడి తగ్గిందని వ్యవసాయ ఉపసంచాలకులు చక్రి నాయక్ వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హసీనా బేగం స్థానిక రెవెన్యూ అధికారి మద్దిలేటి. రైతులు చిన్న అయ్యన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

10 మంది బాల కార్మికులకు విముక్తి : ఎస్పీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పదిమంది బాల కార్మికులకు విముక్తి కలిగినట్లు పేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్ బృందం దాడుల్లో పదిమంది బాల కార్మికులను పట్టుకున్నట్లు తెలిపారు. అందులో 3 బాలికలు,7 గురు బాలురు ఉన్నట్లు వివరించారు వీరంతా హోటలలో కిరాణా షాపులలో మెకానిక్ షాపులలో వెల్డింగ్ షాపులలో గృహ నిర్మాణ ఇటుక బట్టీ పనులలో బాల కార్మికులుగా పనిచేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ స్మైల్ బృందం దాడులు నిర్వహించి బాల కార్మికులను సిడబ్ల్యుసి కార్యాలయంలో అప్పగించినట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులుగా కనిపించినచో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

ఏప్రిల్ 14న దండోర మహధర్నా

మక్తల్ : ఏప్రిల్ 14న 2023 ఇందిరాపార్క్ వద్ద జరుగు దండోర మహధర్నా ను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలో ఈ కరపత్ర ఆవిష్కరించారు. హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరుగు దండోరా మహాధర్నాను ఏప్రిల్ 14న విజయవంతం చేసి అదేవిధంగా అంతకు ముందు జరుగు ఫిబ్రవరి 03 కలెక్టరేట్ల ముందు జరుగు ధర్నాలు విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు కోరారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాస్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉజ్జల్లి వెంకటేష్ అంబేద్కర్ యువజన సంఘం తాజా మాజీ అధ్యక్షుడు జె, నర్సిములు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు చెన్నప్ప ఆంజనేయులు శివరాజ్ ఆనంద్ షానూర్ తదితరులు పాల్గొన్నారు.

'పిల్లలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి'

అయిజ : పిల్లలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఫౌండర్ శ్యాంకుంటి పేర్కొన్నారు అయిజ లో గత మూడు రోజులుగా చిన్నారులకు ఎంబి బేతేలు చర్చిలో గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు అయితే సోమవారం గుడ్ లైఫ్ వారు భారీ ఎత్తున ఎం.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో తలపెట్టిన ప్రోగ్రాముకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన ఈ శిక్షణ ఉమ్మడి జిల్లాలో 750 గ్రామాల్లో వివిధ చర్చిలలో చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విదేశీ యువకులు నిర్వాహకులు సైమన్ రవి జమ్మన్న జయన్న భాస్కర్ మహేష్ లు చిన్నారులు సుమారు పది వేల మంది పాల్గొన్నారు

'రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

గట్టు :రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మండలం పరిధిలో ఆరగిద్ద గ్రామంలో శ్రీ శివ వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రైతు సంబరాలు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారుఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారుఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. రైతు సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న అంత రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను వృషభరాజములకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో వ్యవసాయం అంటే దండగా అనేవారని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రైతులకు మేలు చేసే విధంగా అనేక పథకాలు అమలు చేసి రైతన్నలకు అండగా నిలిచారని తెలియజేశారు. రైతన్నకు తెలంగాణ ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతుల కొరకు రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా కరోనా కష్ట సమయంలో కూడా రైతులు పండించిన పంట ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాలోకి డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ సహాయం సహకారాలతో త్వరలో గట్టు ఎత్తిపోతల పథకం పనులను కొనసాగుతున్నాయి త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేసుకొని రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని తెలిపారు.రైతు సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పోటీలో గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి.గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ, యూత్ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువా మెమొంటో తో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల,కె.టి దొడ్డి మండలం వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు సర్పంచ్ పటేల్ యోగేశ్వరి , ఎంపీటీసీ లక్ష్మి , ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు , వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తిప్పారెడ్డి, అంగడి బస్వరాజ్, గద్వాల తిమ్మప్ప, కురుమన్న , హనుమన్న , తిప్పన్న , కృష్ణ, జయన్న, యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, వీరేష్,రవి, రఫీ, నాయకులుయూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యా స్ఫూర్తి ప్రదాత జార్జిరెడ్డి: ఐఎఫ్టియు

నవతెలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఐ ఎఫ్ టియు, పిడిఎస్యు ఆధ్వర్యంలో జార్జిరెడ్డి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వంశీ కుమార్ మాట్లాడుతూ..జార్జిరెడ్డి పుట్టుక ఒక్క గొప్ప పరిణా మంగా భావిస్తూ ఆయన జన్మదినాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా సహాయ కార్యదర్శి మురళీ కృష్ణ,మన్యం,ప్రశాంత్,తోఫిక్, ఐఎఫ్టియు నాయకులు వెంకటేష్, కోళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన జై నడిగడ్డ యువత ఆత్మీయుల కలయిక మరియు 2023 నూతన క్యాలెండను జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ బొమ్మల రామకృష్ణ,డాక్టర్ వి ఎం అజయ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో చైర్మన్ రైతుల మధుసూదన్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ,జై నడిగడ్డ యువత జిల్లా కోఆర్డినేటర్లు పవన్ కుమార్ సాగర్, బొప్పల శ్రీనివాస్ , వీరేష్,సత్యం, రంగస్వామి గౌడ్, నరసింహులు గౌడ్, తాటికుంట వీరేష్ గౌడ్, తాటికుంట తాటికుంట మహేందర్ గౌడ్, మోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

రూరల్ వికెట్ అండ్ గ్లోబల్ వికెట్" అనే పేరుతొ గ్రామీణ క్రీడాలను ప్రోత్సాహం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ మాట్లాడుతూ. అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారులు స్థానిక తెరుమైదానంలో బాంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ తో పాటు 18 రాష్ట్రలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో నాటా కు చెందిన డోనార్స్ వెంకట్రామారెడ్డి క్రీడాకారులను, విద్య, వైద్యంను ప్రోత్సాహించే వ్యక్తులను ఎప్పుడు ఆదరించాలని వేదికపై ఉండే విన్న వించారు. నేపాల్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తో పాటు భారతదేశంలో గల 18 రాష్ట్రలకు చెందిన క్రీడాకారులు ఇందులో పాల్గొవడం సంతోషంగా ఉందన్నారు. రూరల్ వికెట్ అండ్ గ్లోబల్ వికెటొ అనే పేరుతొ గ్రామీణ క్రీడాలను ప్రోత్సాహం అందిం చాలనే సంకల్పంతో "నాటా" సేవా సంస్థ మారరీ బ్రదర్స్ నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని "కేలో ఇండియా" స్ఫూర్తితో దేశంలో గ్రామీణ క్రీడాను దేశస్థాయికి ఎదిగేలా నరేంద్ర మోది ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రీడా కారులను ప్రోత్సాహం అందించే విధంగా డిగ్రీ కళా శాలలో క్రీడా కోటను కేటాయించాలని దోస్త్ కాస్తా దుస్మాన్ గా మారిందని డి కె అరుణ విమర్శి ంచారు. క్రీడాల కోసం కేటాయించిన బడ్జెట్ ను ఖర్చు చేయకుండా, కబడ్డీ, ఫూట్ బాల్, క్రికెట్,600 కోట్లు పక్కదారి పట్టించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వనీకే చెల్లుతుందన్నారు. పక్క రాష్ట్రంలో పీవి సింధు కు జాయింట్ కలెక్టర్ హోదా కల్పించారాని మన రాష్ట్రంలో ద్రోణచార్య పథకం కళ్గిన క్రీడాకారుడికి హౌట్ సోర్సింగ్ ఉద్యోగంతో జీవనం సాగిస్తున్నారాని ఆరోపణ వ్యక్తం చేసిన డి కె అరుణ...దేశంలో 64 మెడల్స్ దేశ ప్రధానమంత్రి క్రీడాలకు ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో 23 పథకాల్లో రావడనికి దేశప్రధాని కారణమన్నారు. నేడు గ్రామంలో క్రీడా ప్రాంగణాల పేరుతొ గ్రామాల్లో గల పేదవారి స్థలాలను కబ్జా చేయడమే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య ఉద్దేశంగా ముందుకు వెళ్లడం బాధాకరమన్నారు.